తుడుందెబ్బపై విమర్శలు చేయడం సరికాదు


మాట్లాడుతున్న తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేశ్

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 5 : ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బపై ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ విమర్శలు చేయడం సరికాదని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ తుడుందెబ్బపై చేసిన విమర్శలను ఖండిస్తున్నామని తెలిపారు. తుడుందెబ్బ విద్యార్థి సంఘం నాయకుడిగా, ఐటీడీఏ పెసా చట్టం కోఆర్డినేటర్గా, ఎమ్మెల్యేగా గుర్తింపు ఇచ్చిన సంస్థ తుడుందెబ్బ కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన సభ పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి తప్ప, ఆదివాసీ సమస్యల మీద మాట్లాడక పోవడం విచారకరమన్నారు. ఆదివాసీ సంఘాల పెద్దలు ఎస్పీ అనుమతితో సీఎంను కలవడానికి ప్రయత్నించిన అనుమతించకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాపురావ్, తుడుందెబ్బ మహిళా అధ్యక్షురాలు పెందూర్ పుష్పరాణి, జిల్లా ఉపాధ్యక్షుడు భరత్, మండలాధ్యక్షుడు జుగ్నాక్ భరత్ పాల్గొన్నారు.

హీరాసుక్క జయంతి కరపత్రాల విడుదల


కరపత్రాలు విడుదల చేస్తున్న పర్ధాన్ సంఘం సభ్యులు

జైనథ్(బేల), ఫిబ్రవరి 5 : బేలలోని రాంమందిరంలో హీరాసుక్క జయంతి జిల్లా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దుర్వ నగేశ్, పర్ధాన్ సంఘం మండలాధ్యక్షుడు నైతం సీతారాంతో కలిసి హీరాసుక్క జయంతి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా దుర్వ నగేశ్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన ఇంద్రవెల్లిలో నిర్వహించే గోండి ధర్మగురు హీరాసుక్క జయంతి వేడుకలకు మండలంలోని పర్ధాన్ కదిలి రావాలని పిలుపునిచ్చారు. పర్ధాన్ సంఘం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని రాజకీయంగా ఎదగడానికి అందరూ కలిసి కట్టుగా పోరాడి ముందుకెళ్లాలని యువతకు పిలుపునిచ్చారు. మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూసం ఆనంద్రావ్, కోశాధికారి యాదవ్, ముఖ్య సలహాదారులు గేడం మాధవ్, పుసాం రితేశ్, రమేశ్, సచిన్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామంగా ప్రకటించాలి

బోథ్, ఫిబ్రవరి 5 : సాకేర గ్రామ పంచాయతీ పరిధిలోని సూర్యనగర్ గ్రామస్తులు సోమవారం తమ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని తహసీల్దార్ సుభాష్ చందర్కు వినతిపత్రం ఇచ్చారు. తమ గ్రామంలో 800 మంది వరకు జనాభా, 510 మంది ఓటర్లు, 141 కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో 110 కుటుంబాల గిరిజనులు, 31 ఎస్సీ కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. అన్ని అర్హతలు కలిగి ఉన్న తమ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విద్యుత్ వినియోగదారులు సవరణ చేసుకోవాలి

భీంపూర్, ఫిబ్రవరి 5 : మండలంలోని ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులపై వారసుల నుంచి పేరు మార్పు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈ శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్ణీత అప్లికేషన్‌తో పాటు కుటుంబ సభ్యుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకొని తమకు అందజేయాలని సూచించారు. అప్పుడు ప్రభుత్వం అందజేస్తున్న 101 యూనిట్ల ఉచిత విద్యుత్ వర్తిస్తుందని పేర్కొన్నారు.

రైలు ఢీ కొని ఒకరికి గాయాలు

తాంసి(తలమడుగు), ఫిబ్రవరి 5: రైలు ఢీ కొని వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన తలమడుగు మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. డోర్లి గేటు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తికి రైలు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రెండు కాలు, తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగ్రాతుడిని అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు.

మూడు విప్లవ పార్టీల విలీనం

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : దేశంలోని 14 రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న మూడు సీపీఐ ఎంఎల్ పార్టీలు ఒక్కటిగా విలీనం అయ్యాయని ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు కే రాజన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దస్నాపూర్‌లో గల కుమ్రం భీం భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా విప్లవ పార్టీగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్‌గా ఆవిర్భవించడం జరిగిందన్నారు. దేశ కార్మిక ఉద్యమానికి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. మూడు విప్లవ పార్టీలు ఒక్కటైన సందర్భంగా ఖమ్మంలో మార్చిలో 3,4,5వ తేదీల్లో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి జగన్‌సింగ్, సభ్యులు పాల్గొన్నారు.

మహిళల రక్షణపై అవగాహన

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలోని హమాలీవాడ, చిల్కురి లక్ష్మీనగర్ హెల్త్ సెంటర్‌లో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ యశోద ఆశ కార్యకర్తలకు బేటి బచావో బేటీపడావో, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దీపిక, యూపీహెచ్‌సీ, సఖీ కేంద్రం సిబ్బంది సుకేష్ణ పాల్గొన్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ రాహుల్‌రాజ్
- ప్రజావాణిలో అర్జీల స్వీకరణ

ఎదులాపురం: అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : ప్రజావాణిలో ప్రజలు విన్నవించిన సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ధరణి, ఆసరా, డబుల్‌బెడ్రూం ఇండ్లు, తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. దరఖాస్తుదారులకు రాతపూర్వకంగా సమాచారం అందించాలన్నారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగొద్దు


అర్జీదారులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా

ఉట్నూర్, ఫిబ్రవరి 5: కేస్లాపూర్ నాగోబా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగవద్దని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీవో క్యాంపు కార్యాలయంలో నాగోబా జాతరపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభంకానున్న నాగోబా జాతరకు ఆదివాసులు, ఇతరులు వచ్చే అవకాశం ఉందన్నారు. కావున వీధి దీపాలు, హైపోక్లోరైట్ ద్రావణం పిచికారీ చేయడం, శానిటేషన్, హైమస్ లైట్లు, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు లాంటి సౌకర్యాలు చేయాలన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డీడీ దిలీప్ కుమార్, డీఎస్పీ నాగేందర్ గౌడ్, ఇంజినీరింగ్ ఈఈ రాథోడ్ భీంరావ్, ఏపీవో భాస్కర్, ఈవో రాజమౌళి, ఏవో రాంబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా పేర్కొన్నారు. సోమవారం ప్రాంగణంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అర్జీదారులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నార్నూర్ మండలం జాందా గ్రామానికి చెందిన ఆత్రం అమృత తనకు వైద్య చికిత్సకు ఆర్థిక సాయం చేయాలని, ఉట్నూర్‌కు చెందిన సెడ్మాకి సంధ్య కుట్టుమిషన్ అందించి ఉపాధి కల్పించాలని, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పానపఠార్ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామానికి ఇండ్లు మంజూరు చేయాలని, జైనూర్ మండలం దబోలి గ్రామానికి చెందిన సిడాం ముత్తతనకు ఆయిల్ ఇంజన్ ఇప్పించాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇండ్లు, స్వయం ఉపాధి కోసం లోన్స్ కావాలని అర్జీలు పెట్టుకున్నారు. కార్యక్రమంలో ఏపీవో కనక భీంరావ్, ఈఈ భీంరావ్, ఏవో రాంబాబు, ఏపీవో పీవీటీజీ ఆత్రం భాస్కర్, పీహెచ్‌వో సందీప్, ఆర్‌సీవో గంగాధర్, ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, డీపీవో ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే నాగోబా ఆలయ అభివృద్ధి

జీవో పత్రాలు చూపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : నాగోబా ఆలయ అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం రూ.9 కోట్లకు పైగా నిధులు కేటాయించిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎటువంటి అభివృద్ధి జరగడం లేదని వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని బీఆర్ఎస్ నాయకుడు కొడప సోనేరావ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఇంద్రవెల్లిలో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులకు సంబంధించిన జీవో పత్రాలను చూపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి సంబంధం లేని వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు పరమేశ్వర్, గేడం రాము, గంగయ్య, రాజు, కొడప రాజు, కుమ్ర రాజు పాల్గొన్నారు.

అమర సైనికుని భార్యకు చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న జిల్లా సైనిక సంక్షేమాధికారి వెంకటేశ్వర్లు

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సురేశ్ మండల్ ఇటీవల మరణించాడు. ఆయన భార్య తపోసే మండల్‌కు సైనిక సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన రూ.2లక్ష చెక్కును సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు అందజేశారు. కార్యక్రమంలో డీపీఆర్వో విష్ణువర్ధన్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

గిరిజనేతరుల సమస్యలు పరిష్కరిస్తా

మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జూ పటేల్

ఉట్నూర్, ఫిబ్రవరి 5 : గిరిజనేతరుల సమస్యలు పరిష్కరిస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జూ పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గిరిజనేతరుల ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గతంలో గిరిజనేతరులకు పోడు భూములకు పహాణీలు, రుణాలు ఇచ్చారన్నారు. అలాగే త్వరలో సీఎం ఆధ్వర్యంలో గిరిజనేతరుల సమస్యలపై విన్నవించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గిరిజనేతరుల నాయకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మాల సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

బోథ్, ఫిబ్రవరి 5: కన్గుట్ట గ్రామంలో సోమవారం మాల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడు ఎలుక రాజు, మండల నాయకులు బత్తుల ఊశన్న ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొటాడి స్వామి, ఉపాధ్యక్షుడిగా బొడ చిన్న గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా కొటాడి శంకర్, కోశాధికారిగా లక్ష్మణ్, కార్యదర్శిగా కొటాడి గంగాధర్, సభ్యులుగా సాగర్, లక్ష్మణ్, రాముడు, రామకృష్ణ, శివకుమార్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

పరామర్శ

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 5: మండలం కేంద్రంలోని బోయవాడకు చెందిన వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర రాయకుడు గంగాధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. గంగాధర్‌ను సోమవారం బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు రామగిరి వాసు, సోషల్ మీడియా నాయకుడు బాబా శ్యాం ఉన్నారు.

వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలి

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డిప్యూటీ పారా మెడికల్ అధికారి

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : విద్యార్థులు వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలని డిప్యూటీ పారా మెడికల్ అధికారి సిడాం వామన్‌రావ్ అన్నారు. సోమవారం పట్టణంలోని రణదివ్యనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కుష్టువ్యాధి నివారణ పక్షోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స తదితర విషయాల గురించి వివరించారు. అందరూ అపోహలు వీడి పరీక్ష చేసుకొని అనుమానం ఉంటే దగ్గరలోని వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ వ్యాధికి ప్రభుత్వ దవాఖానల్లో ఉచితంగా చికిత్స అందిస్తామన్నారు. కుష్టువ్యాధి రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భూపతిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీహరి, లక్ష్మణ్, ఎల్టీ రమణాచారి, ఆశకార్యకర్తలు దీక్ష, సంగీత, పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

మరో ఉపాధ్యాయుడిని నియమించాలి

అంతర్గాంలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

భీంపూర్, ఫిబ్రవరి 5 : అంతర్గాం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరో ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామస్తులు సోమవారం బడి ఎదుట ఆందోళన చేపట్టారు. పాఠశాలలో 81 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరే ఉపాధ్యాయులున్నారని, తమ పాఠశాలకు మరో ఉపాధ్యాయుడిని నియమించకపోతే బడి మూనేసి పిల్లలను ప్రైవేట్‌కు పంపుతామని ఎస్ఎంసీ చైర్మన్ ఖాదర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బక్కి లలిత, నాయకులు గంగారెడ్డి, రాకేశ్, కపిల్,స్వామి, అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ రైల్వే లైన్ సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని కమిటీ నిర్ణయించిందని సాధన కమిటీ అధ్యక్షుడు కశావేణ నారాయణ యాదవ్, కార్యదర్శి నరేందర్ తెలిపారు. ఆర్అండ్‌బీ అతిథి గృహం ఎదుట కొనసాగుతున్న రిలే దీక్షలో భాగంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఉద్యమాన్ని చేపట్టాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, ఫిబ్రవరి 5 : పొచ్చర గ్రామానికి చెందిన గొండ్ల రంజిత, ధన్నూర్(బీ) గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు జక్క రాంరెడ్డి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బోథ్, ఫిబ్రవరి 5: ఘన్పూర్ గ్రామంలో రాథోడ్ భగవాన్ దాస్ సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్నది. సోమవారం ఎంపీపీ తుల శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు శ్రీధర్ రెడ్డి, గులాబ్, సురేంద్ యాదవ్, ఎంపీటీసీలు రోహిదాస్, మహిపాల్ ఉన్నారు.

రాథోడ్ భగవాన్ దాస్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుమేర్ పాషా

బోథ్, ఫిబ్రవరి 5: తప్పుల తడకగా తయారు చేసిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుమేర్ పాషా డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోథ్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం-2020ను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని సంతకాల సేకరణ చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ విద్యాలయంలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మున్సిఫ్, ప్రేమ్, రవి, అజయ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీమంత్రి జోగు రామన్న

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం పట్టణంలోని తాలూకా పద్మశాలీ సంఘం భవనంలో మాజీమంత్రి జోగు రామన్న ఆవిష్కరించారు.సంఘం నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ చేనేత ఐక్య వేదిక ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై అభినందనలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి సంఘం బాధ్యులు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో తాలూకా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బొమ్మకంటి రమేశ్, నాయకులు జిట్ట రమేశ్, దాసరి రమేశ్, ఆశన్న, నాగన్న, అనుముల ఊశన్న, గాజుల హన్మండ్లు పాల్గొన్నారు.

పోలీస్ అసోసియేషన్

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : నూతన ఉత్సాహంతో ప్రజలకు మరింత చేరువై విధులు నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి ఉందని ఎస్పీ గౌష్ ఆలం సూచించారు. పోలీసు దర్యాప్తులో మరింత సాంకేతిక పరిజ్ఞానం జోడించి నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోలీస్ క్యాలెండర్‌ను సోమవారం ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయంలో అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ సీహెచ్ శ్రీనివాస్ జి, ఆర్ఐ సీఐటీ మురళి, ఏవో భక్త ప్రహ్లాద్, అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సభ్యులు గిన్నెల సత్యనారాయణ, దేవీదాస్ పాల్గొన్నారు.

టీజీపీఎల్ఏ ...

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపక సంఘం (టీజీపీఎల్ఏ) 2024 క్యాలెండర్‌ను సోమవారం ప్రిన్సిపాల్ పీ భరద్వాజ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్, జనరల్ సెక్రటరీ అస్మతుల్లా ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామేశ్వర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు గజానంద్‌రావ్, విభాగాధిపతులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ గౌష్ ఆలం, అసోసియేషన్ సభ్యులు

సమ్మెను విజయవంతం చేయాలి

పోస్టర్ విడుదల చేస్తున్న జిల్లా సహాయ కార్యదర్శి కల్లపల్లి గంగయ్య

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 5: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16వ తేదీన గ్రామీణ బంద్ సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కల్లపల్లి గంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం సిరికొండలో సమ్మెకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీం వర్కర్లు, ఆశ కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ రంగాల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. రూ. 10 వేల పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.